Vol/సంపుటి: 1 | No./సంచిక: 296 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 25 మే 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

డెహ్రూడూన్, ఢిల్లీ మధ్య
వందేభారత్
నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ మే24(యదార్థవాది): ఉత్తరాఖండ్‌లో తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించనున్నారు. ఈ రైలును ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారని ప్రధాన్ పత్రాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా పాల్గొనున్నారు. ఈ రైలు మిగతా 2లో..

ప్రపంచం ముంగిట మరో ముప్పు

కోవిడ్ లాంటిదే మరో వేరియంట్..
ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక
కోవిడ్ 19 మహమ్మారి కంటే ప్రాణాంతకమైన మహమ్మారి
జెనీవాలోని డబ్ల్యూహెచ్ఓ అసెంబ్లీ సమావేశాల్లో వెల్లడి



జెనీవా మే 24(యదార్థవాది)ప్రపంచవ్యాప్తంగా రాబోయే కాలంలో మరో మహమ్మారి ప్రమాదం పొంచి ఉందని, రాబోయే కాలంలో తదుపరి మహమ్మారిని ప్రపంచ దేశాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డబ్ల్యు హెచ్ఓ హెచ్చరించింది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో డబ్ల్యు హెచ్ఓ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో డబ్ల్యు హెచ్ఓ హెడ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ 'కోవిడ్ '19 మహమ్మారి ముగింపుతో, ప్రపంచ ముప్పు ముగిసిపోలేదు. కోవిడ్‌లాంటిదే మరో వేరియంట్ రూపాంతరం చెందే అవకాశముంది. ఈ కొత్త వేరియంట్ వల్ల కొత్త వ్యాధులు పుట్టుకొస్తాయి. అత్యధిక మరణాలు కూడా సంభవించే అవకాశముంది. మరో వ్యాధికారక ముప్పు మిగిలే ఉంది. కోవిడ్ '19 మహమ్మారికంటే 'ప్రాణాంతకమైన' మరో మహమ్మారి కోసం ప్రపంచం సిద్ధంగా ఉండాలి' అని అయన హెచ్చరించారు. ఈ సందర్భంగా తదుపరి మహమ్మారిని ఎదుర్కోనేందుకు, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ప్రభావవంతమైన ప్రపంచ యంత్రాంగాల అవసరాన్ని అయన నొక్కి చెప్పారు. 'తదుపరి మహమ్మారి పుట్టుకొస్తే ఆ మహమ్మారి పరిస్థితులను ఎదుర్కోనేందుకు మనమంతా సర్వసన్నద్ధంగా, సమిష్టిగా, సమానంగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి' అని అయన సలహా ఇచ్చారు. అలాగే ఫిస్టెమ్యుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీ) కింద ఆరోగ్య సంబంధిత లక్ష్యాలకు కోవిడ్ '19 గణనీయమైన ప్రభావాలను కలిగి ఉందని టెడ్రెస్ చెప్పారు. 2017 డబ్ల్యు హెచ్ఓ అసెంబ్లీ సమావేశాల్లో ట్రిపుల్ బిలియన్ లక్ష్యంగా పెట్టుకుంది. అంటే, ప్రపంచవ్యాప్తంగా బిలియన్ మందికి ఆరోగ్యకరిత ఆరోగ్య జనరేజ్ ఉందని భరోసా కల్పించడం, మరో బిలియన్ కంటే ఎక్కువ మందికి ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నుండి రక్షించడం, మరో బిలియన్ కంటే ఎక్కువ మందికి మెరుగైన ఆరోగ్యం కల్పించడం వంటి ట్రిపుల్ బిలియన్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ లక్ష్యాల పురోగతిపై కూడా టన్ కరోనా ప్రభావితం చేసిందని టెడ్రెస్ అన్నారు.

వచ్చే ఎన్నికల్లో మాకు 80 సీట్లు ఖాయం
సర్వేల ఆధారంగానే టిక్కెట్లు: పీసీసీ చీఫ్ రేవంత్

హైదరాబాద్ మే 24 (యదార్థవాది) కాంగ్రెస్ పార్టీలో సర్వే ఆధారంగానే టికెట్ కేటాయింపు జరుగుతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గెలుపు ఆధారంగానే ఎంపిక ఉంటుందని అన్నారు. తనతో పాటుగా పార్టీలో ప్రతి ఒక్కరికి సర్వేనే ప్రమాణికమని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా సీఎం సిద్దారామయ్య అడిగిన టికెట్ కాకుండా సర్వే ఆధారంగానే టిక్కెట్ ఇచ్చారని రేవంత్ తెలిపారు. కొత్తగా మిగతా 2లో..

సంస్కార హీనుడు
రేవంత్ రెడ్డి

- రాజకీయాలు మానుకుంటే రేవంత్ కు తీర సారె పెడతాను
- అభద్రతకు లోనవుతున్నరేవంత్ రెడ్డి
- అడ్వకేట్ యుగంధర్ ను ఏరామన్మంచిన వైఎస్ షర్మిల

హైదరాబాద్,మే24(యదార్థవాది): సీఎం కేసీఆర్ తెలంగాణను ఆఫ్ట్రస్టాన్ లాగా మార్చారని, తాలిబన్ నాయకుడు కేసీఆర్ అని వైఎస్ షర్మిల విమర్శించారు. రాష్ట్రంలో తాలిబన్ రాజ్యం నడుస్తోందన్నారు. బోడుప్పల్ అదయ ఆమ్మునిటలో రేవిత్ పాదయాత్ర అడ్డకేటే యుగంధర్‌పై షర్మిల వెళ్లి పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన షర్మిల.. దళితబంధులో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తే సర్కార్ శ్వేపు బహిమతి దాడి చేయడమేనా అని ప్రశ్నించారు. దళిత బిడ్డ మీద దాడులు జరిగితే పోలీసులు కేసు కూడా నమోదు మిగతా 2లో..

2లో..

అఖిల ప్రియకు
ఊరట
బెయిల్ మంజూరు చేసిన కోర్టు

విద్యుత్‌తోనే ఉన్నత స్థానం
సాధ్యం

- ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే లక్ష్యం
- సామాజికంగా ఎదగాలన్న సంకల్పంతో ఉన్నాం
- జగనన్న విద్యాదీవన పథకం కింద రూ.703 కోట్ల బదలీ
- కొవ్వూరులో బటన్ నొక్కి బదలీ చేసిన సిఎం జగన్

కాకినాడ మే 24(యదార్థవాది) జీవితంలో ఉన్నతస్థాయికి వెళ్లాలంటే విద్యతోనే సాధ్యమని సిఎం జగన్ అన్నారు. తరాల తలరాతలు మారాలంటే విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. నాలుగేళ్ల పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, నిరుపేదలు సామాజికంగా ఎదగాలని ఆశించారు. జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో పాల్గనేందుకు తూర్పో గోదావరి జిల్లా కొవ్వూరుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ బుధవారం ఉదయం చేరుకున్నారు. మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన, విశ్వరూపులు సిఎం జగన్‌కు స్వాగతం పలికారు. జనవరి మార్చి 2023 త్రైమాసికానికి 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చుస్తూ రూ.703 కోట్లను సిఎం జగన్ బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ విద్యా దీవెన ద్వారా ఇప్పటివరకూ రూ. 10, 636 కోట్లు ఖర్చు చేశామని సిఎం తెలిపారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 703 కోట్లు జమ చేస్తున్నామన్నారు. విద్యా దీవెనతో 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. వివక్ష పోవాలన్నా, పేదరికం పోవాలన్నా చదువన్నదే గొప్ప అస్త్రం అని వర్ణించారు. పిల్లలు చదువుకుంటే భవితరాలు బాగు పడతాయని కోరారు. పిల్లల చదువులపై చేస్తున్న ఖర్చు హ్యూమన్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ మిగతా 2లో..

బనవతారకం ఆసుపత్రిక
జాతీయ అవార్డు
బాలకృష్ణను అభినందించిన చంద్రబాబు

2లో..

విదేశీ వాడకాలను
తగ్గించాలి

- స్వదేశీ ఉత్పత్తులతోనే యువతకు ఉపాధి
- కాశ్మీర్ స్వయం సమృద్ధి దిశగా కృషి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో..

ఔరంగాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- తెలంగాణకు చెందిన నలుగురు అన్నదమ్ముల దుర్మరణం
- బంధువు అంత్యక్రియల కోసం చౌటపల్లి వచ్చిన అన్నదమ్ములు
- కుటుంబ సభ్యులను గ్రామంలోనే ఉంచి కారులో సూరత్‌కు
- ఔరంగాబాద్ వద్ద అదుపుతప్పి పల్టీలు కొట్టిన కారు

2లో..

పార్లమెంటులో రాజ దండం

- ఈనెల 28న జాతికి అంకితం చేయనున్న ప్రధాని
- కొన్ని యుగాలతో ముడిపడి ఉన్న సెంగోల్ సాంప్రదాయం
- అధికార మార్పిడికి చిహ్నంగా చరిత్రలో కీలక పాత్ర
- మరోమారు వెలుగులోకి సెంగోల్ విశేషాలు
- వెల్లడించిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా

2లో..

జన సైనికుల మజ్జిగ పంపిణీ

కోరుకొండ మే 24 (యదార్థవాది) రాజానగరం నియోజకవర్గంలో ముఖ్య కూడళ్లలో పాదచారులకు, ప్రయాణికులకు నేనవి తాపాన్ని, ఎండ వేడి నుండి ఉపశమనం కొరకు దాహర్తిని తీర్చడానికి సేవాతత్పరుడు, జనసేన నాయకులు బత్తుల బలరామ కృష్ణ నియోజకర్గ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఏర్పాటు చేసిన చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం రాజానగరం బస్ స్టాప్ లో ఉదయం నుండి విజయవం తంగా ప్రయాణికులకు అందించిన జనసైనికులు.

ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా

విశాఖపట్నం మే 24 (యదార్థవాది) జీవీఎంసీ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తే జరిమానాలను విధించనున్నట్లు జోన్ -5 కమిషనర్ జి.ఆర్.జి.కృష్ణ ప్రెస్‌నోట్‌లో వెల్లడించారు. ఒకటో వార్డు చావలమందం కాన్వెంట్ కూడలి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉదయం అయన పర్యటించారు. రహదారులపై వ్యర్థాలు లేకుండా చూడవలసిన బాధ్యత కార్పొరేటర్లపై ఉందన్నారు. సీపీఐ ప్లాస్టిక్ నిర్మూలన తోడ్పడుంట్ పర్ణ కనిపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జరిమానాలు వసూలు చేయాలని అధికారులు ఆదేశించారు.

వచ్చే ఎన్నికల్లో మాకు 80 సీట్లు ఖాయం

మొదటిపేజీ తరువాయి..

పార్టీలో చేరే వారికి కూడా ఇదే వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తాక్రే కూడా ఇదే విషయాన్ని చెప్పారన్నారు. కర్ణాటకలో విజయం తరహాలో తెలంగాణలో కూడా గెలుస్తామన్న ధీరోసా కలిగిందన్నారు. మరోవైపు మాజీ ఏంపీ పొంగలేటి పార్టీలో చేరికపై రేవంత్ స్పందించారు. ప్రతిపాదన వచ్చినప్పుడు దానిపై చర్చ చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో పొత్తులపై చర్చిస్తామని చెప్పుకొచ్చారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ మీద తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చెప్పిన రేవంత్ తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు. రాహోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 80 సీట్లు గెలిచి అధికారం చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.

డెహ్రాడూన్ ఢిల్లీ మధ్య వందేభారత్

మొదటిపేజీ తరువాయి..

డెహ్రాడూన్, న్యూఢిల్లీ మధ్య నడవనుంది. ఈ ఏడాది జూన్ నాటికి దాదాపు అన్ని రాష్ట్రాలకు వందే భారత్ రైళ్లను ప్రారంభించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అంతకుముందు 2023 మే 18న ఢిల్లీ', హౌరా మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. మరోవైపు తెలంగాణకు ఇక త్వరలో మరో వందే భారత్ రైలు రానుంది. ప్రస్తుతం తెలంగాణలో రెండు వందే భారత్ ట్రైన్లు నడుస్తున్నాయి. తొలుత సికింద్రాబాద్' విశాఖపట్నం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం కాగా.. ఆ తర్వాత సికింద్రాబాద్' తిరుపతి మధ్య కూడా వందే భారత్ ట్రైన్ నడుస్తోంది. వీటికి ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. దీంతో మరొక వందే భారత్ ట్రైన్ కోసం భారతీయ రైల్వే పని చేస్తోంది. ఈ సెమీ హైస్పీడ్ ట్రైన్ మహారాష్ట్రలోని నాగ్‌పుర్ నుంచి తెలంగాణలోని సికింద్రాబాద్ వరకు నడవనున్నట్లు సమాచారం.

బసవతారకం ఆసుపత్రికి జాతీయ అవార్డు

హైదరాబాద్ మే 24 (యదార్థవాది) గత కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ కేంద్రంగా వేలాది క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల టీటీపీ అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. భారత్ లోనే రెండో అత్యుత్తమ ఆంకాలజీ ఆసుపత్రిగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని అవుట్ లుక్ ఇండియా మ్యాగజైన్ అవార్డును ఎంపిక చేసిందని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా బసవతారకం ' ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ, యాజమాన్యం, సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ప్రపంచస్థాయి క్యాన్సర్ చికిత్సను సమగ్ర రీతిలో అందించేందుకు ఈ ఆసుపత్రి బృందం బృహత్ ప్రయత్నం చేస్తోందంటూ చంద్రబాబు కొనియాడారు. మృత్యువుతో నిరంతరం, అత్యాధునిక క్యాన్సర్ చికిత్స విధానాలు, చికిత్స వ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారని వివరించారు.

చిత్తవుతున్న ధాన్యం రైతులు
దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

ఆదిలాబాద్,మే24(యదార్థవాది): ఎన్నికర్చలు తీసుకున్నాఅధికారులు పర్యవేక్షి స్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళా రులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా నమస్యలు ఎదుర్కొం టున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గింది ఓ వైపు అందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవర పడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపో వడంతో జిల్లాల్లో దళారులది ఆడిరదే అటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మద్ద దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికా రులు నిబంధనలు పెట్టడంతో ఇష్టపడ పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇరా ఏ గ్రామానికి వెళ్లినా మద్ద ధరలకు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికా రులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

విద్యతోనే ఉన్నత స్థానం సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

అని పిపొరు. రాబోయే రోజుల్లో అంధ్రప్రదేశ్ దేశానికి దశదిశ చూపిస్తుం దని సిఎం జగన్ తెలిపారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపు రేఖలు మారుస్తున్నామన్నారు. ప్రతిభ చూపింరే ప్రతి విద్యార్థికి తోడుగా ఉంటామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి ఒక సత్య నాదెళ్ల రావాలి అని సిఎం కోరారు. గత పాలన దోచుకో, పంచుకో తినుకో అన్నట్లుగా ఉండేదని మిమర్శించారు. గత పాలకులు గజదొంగల ముఠాగా ఏర్పడ్డారని అన్నారు. పేదవాడికి పెత్తందారులకు మధ్య క్లాస్ వార్ జరుగుతోందని, ఒక్క జగనను ఎదుర్కొనేందుకు తోడేళ్లంతా ఏకమవుతున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానిం

తెలంగాణలో తాలిబన్ల రాజ్యం

మొదటిపేజీ తరువాయి..

చేసుకోలేదన్నారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని పర్రిల...రాష్ట్రంలో ' దళితుడకు కనీస గౌరవం కూడా లేదన్నారు. దళితులలో ఓట్లరీ యుంత్రం లాగే చూస్తున్నారని, దళితుల కోసం పెట్టిన ప్రతి పథకమూ మోసమేనని అన్నారు. కేసీఆర్ దోపిడి అని మండిపడ్డారు.పోలీసులను సైతం కేసీఆర్ ప్రైవేట్ సైన్యం లాగా వాడుకుంటున్నారని పర్రిల ఆరోపించారు. తిరుమలలో రీలో ఆఫీసుక్లం అర్చర్చులో రూ. చేర్చామని చేర్చామని అనుకున్నామని కానీ పోలీసులు తమ ధర్నాకు అనుమతి ఇవ్వలేదన్నారు. ' బంగారు తెలం గాణలో ప్రజల చక్షాస నిలబడరు పోరీమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోరాలు చేయాలంటే ప్రతిపక్షాలకు స్వేచ్ఛలేదన్నారు పర్రిల. ఇకపోతే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పై పర్రిల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాది ఆంధ్ర అయితే.. మరి సోనియా గాంధీది ఎక్కడ..? అమెది ఇటలీ కదా' అని ప్రశ్నించారు. ఒక ప్రాంతాన్ని వదిలేసి.. సొంత వాళ్లను కావుకొని... ఒక మహిళ పెళ్లి చేసుకున్నందుకు .. విడ్డరను కని తనని తానే అంకితం చేసుకుని మహిళ అని అన్నారు. ఇది మన దేశ సంస్కృతి, గొప్పతనమని, ఇంత గొప్ప సంస్కృతిని అర్థం చేసుకోవాలనుకుంటే సంస్కారం ఉండాలని, ఇంతటి సంస్కారం రేవంత్ రెడ్డికి లేదన్నారు. రేవంత్ రెడ్డి అభద్రతగా ఫీల్ అవుతు న్నారని, తన వల్ల ఆయన ఎనికి ఎక్కడ పోతుందో అని భయంగా ఉందని, అందుకే రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నారని పర్రిల అన్నారు. తెలంగాణలో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ ..ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న ఏకైక పార్టీ వైసీపీ/బీఆర్ఎస్ (బాకీఖ) అని అన్నారు. జై తెలంగాణ అనే హక్కు రేవంత్ రెడ్డి, కేసీఆర్ (బజకీ), మోదీ (ఓసీటకి), సోనియా (, ిరాహుల్ ఱజీ)లకు లేదన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడు కూడా అంధ్ర అని.. ముందు ఆ సంగతి ఏంటో రేవంత్ రెడ్డి చూడాలని పర్రిల వ్యాఖ్యానించారు.

పార్లమెంటులో రాజ దండం

న్యూఢల్లీ మే24 (యదార్థవాది) కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని మోదీ 28నమోకి అంకితం చేయనున్నారు. ఈ సందర్భంగా మరో చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించనున్నట్లు హోంమంత్రి అమిత్ షా తెలిపారు. కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్ అనే చారిత్రక రాజదండం ఉంచనున్నట్లు అమిత్‌షా మీడియాకు తెలిపారు.కిషన్ రెడ్డి, అనురాగ్ ఠాకూర్‌లతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. సెంగోల్ వెనక కొన్ని యుగాలతో ముడిపడి ఉన్న సంప్రదాయం ఉందని హోంమంత్రి అమిత్‌షా అన్నారు. అధికార మార్పిడికి సింబాలం దేశచరిత్రలో సెంగోల్ కీలక పాత్ర పోషిం చిందన్నారు. దీనిపై ప్రధాని మోదీకి సమాచారం అందరంతో సమగ్ర విచారణ చేపట్టి దేశం ముందు పెట్టాలని నిర్ణయించారని అమిత్‌షా అన్నారు.కొత్త పార్లమెంట్ హౌస్ ప్రారంభోత్సవం రోజున ఏంపిక చేశారని హోం మంత్రి అమిత్ షా అన్నారు. సింగోల్ అంటే తమిళంలో అర్థం 'సంప దతో నిండి ఉన్నది' అని అమిత్ షా తెలిపారు. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంగా తమిళ ప్రజలు సెంగోలను అప్పటి ప్రధాని నెహ్రూకు బహుకరించారు. ఆగస్టు 14 అర్ధరాత్రి ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ రాజదండాన్ని తమిళనాడుకు చెందిన శైవమఠాధిపతులు తొలి ప్రధాని నెహ్రూకు అందజేశారు. తమిళనాడులోని తిరువడుత్తురై శైవ మఠ పీఠాధి పతి సూచనల మేరకు పాత మద్రాసులో ఓ సుర్రకారుడు సెంగోలను తయారు చేసినట్లు చరిత్ర పుస్తకాలు చెబుతున్నారు. 'సెంగోల్' ఇప్పటి వరకు అలహా బాద్ మ్యూజియంలో 'నెహ్రూ కలెక్షన్స్' విభాగంలో భద్రంగా ఉంది. సెంగోల్.. పూర్వం తమళనాడును పాలించిన చక్రవర్తుల శక్తికి సూచకంగా పట్టుకునే ఓ రాజదండమని చరిత్ర ఆధారాలు చెబుతున్నాయి. 'సెంగోల్' న్యాయపరమైన పాలనకు ప్రతీక' అని తమిళ పండితుడు దేవనేయ పవనార్ రాసిన గ్రంథం 'వజాంతమిజాత్చి'లో దీని ప్రస్తావన ఉంది. సెంగోల్ తమిళంలో సెమ్మై అనే తమిళ పదం నుంచి వచ్చింది. సెమ్మై అంటే 'కోల్' అంటే రాజదండం. మన దేశ కొత్త పార్లమెంట్ భవనంలో లోక్ సభ స్పీకర్ సీటు దగ్గర 'సెంగోల్' రాజదండం ఏర్పాటు కాబోతోంది. మే 28న స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దాన్ని అక్కడ ప్రతిష్ఠించబోతు న్నారు. ఏ దేశానికైనా కొత్త రాజుగా పదవీ బాధ్యతలు చేపట్టే సమయంలో ప్రధాన పూజారి ఓ రాజదండం ఆయనకు అందజేసే సంప్రదాయం ఉంది చెప్పుకొచ్చారు. చోళుల ఈ సంప్రదాయాన్ని అనుసరించారని తెలిపారట. దీంతో అలాంటి రాజదండం తయారు చేసే పనిని రాజాజీకి నెహ్రూ అప్ప గించారట. చెంటనే 1947 జులైలో రాజగోపాలాచారి తమిళనాడులో ఉన్న 14ష శతాబ్దం నాటి మఠం 'తిరువడుత్తురై అధీనం'కు వెళ్లి ఒక స్పెషల్ రాజదండం తయారు చేయించమని కోరారు.దీన్ని తయారీ పూర్తయిన తర్వాత రాజదండాన్ని ల్రత్నికి తీసుకొని రావడానికి.. ప్రభుత్వం తరఫున ప్రత్యేక విమానాన్ని చెన్నైకి పంపారు. ఆ విమానంలో కూర్చొని 'తిరువడుత్తురై ఆధీనం' మఠం ప్రీస్టులకులు రాజ దండాన్ని ల్రత్నికి తీసుకె రారు. ఆ మరానికి వెందిన స్వామిజీ ఒకరు ఆ దండాన్ని మొదట లార్డ్ మౌంట్ బాటన్ కు అందించారు. ఆ తర్వాత అతడి నుంచి దానిని నెహ్రూ తిరిగి తీసుకుని గంగాజలంతో పవి్ర చేశారు. ఆ తర్వాత ఆ రాజదండపు నెహ్రూ దగ్గరికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భారతదేశానికి అర్ధరాత్రి స్వతంత్ర ప్రకటన చేయడానికి పెహ్రగంట ముందు దానిని భారత మొదటి ప్రధానికి అందజేశారు.

విదేశీ వాడకాలను తగ్గించాలి

శ్రీకరగర్ మే24(యదార్థవాది) స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించవుడే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ ఉత్పత్తులను తగ్గించి స్వదేశీ ఉత్పత్తు లను వినియోగించాలని వ్యాపారవేత్తలకు సూచించారు. కాశ్మీర్ కూడా అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని, అనేక రకాలైన మానవ ఉత్పత్తుల దేశంలోనే తయారు కావడం అభినందనీయని అన్నారు. పండేక్ష మనిషి కలిగిన ఉత్పత్తులను దేశీయంగా తయారు చేస్తున్నారని తెలిపారు. పర్యాటకంగానూ కాశ్మీర్ మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. జి'20 సదస్సులో పాల్గొంటున్న ఆయన తనను కలసిన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 370 రద్దుతో కాశ్మీర్ దేశంతో మమేకం అయ్యిందన్నారు. ఇది మోదీ, షాల దార్శనికత అన్నారు. ఇకపోతే పర్యాటక పరిరక్షణలో భాగమవడం భారతీయ జీవన విధానమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భవిష్యత్ తరాలకు ఓ మంచి వాతావరణం, ప్రకాంత జీవనం అందించడంకు కృతనిశ్చయంతో పనిచేస్తోందని కిషన్ రెడ్డి చెప్పారు. అందులో భాగంగానే ప్రధాని మోదీ 'మిషన్ లైఫ్'ను ఆవరణ లోకి తీసుకొచ్చారన్నారు. గిరిజనుల అదవుల్లో ప్రకృతితో సహజీవనం చేస్తూ, అదే ప్రకృతిని తమ ైవంగా భావించడమే 'మిషన్ లైఫ్' ప్రోగ్రాము స్ఫూర్తి అని వివరించారు. ఈ దిశగా అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు ఇండియా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రకృతి సంరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలు ఇండియాకు గొప్ప ఆస్తులని ప్రకృతిని ఆరాధిస్తూ దేశంలో ఎన్నో పండుగలు జరుగుతాయని వివరించారు. ఇండియా టూరిజం అభి వృద్ధిలో ఇవన్నీ ప్రత్యేకమైన భూమిక పోషిస్తున్నాయని గర్వు చేశారు. రాష్ట్రాలతో కలిసి పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు శ్రద్ధలేని గ్లోబల్ ఇన్వెస్టమెంట్ సమ్మిట్ ను నిర్వహించనున్నట్లు వెల్లడిరచారు.

ఒంగోబాదల ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మహోత్సవ్‌లోని బెరంగాబాద్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నద మ్ములు దుర్మరణం పాలయ్యారు. వీరిని సిద్దిపేట జిల్లా చౌటుపల్లికి చెందిన ఎరుకల కృష్ణ, సంజీవ్, సురేశ్, హనుమ గుర్తించారు. బతుకమ్మపువు కోసం పీర కొన్నేళ్ల క్రితం గజరాజ్‌పోల్‌ సురశ్ వెళ్లారు. ఐదు రోజుల క్రితం చౌటుపల్లిలో వారి బంధువైన ఎరుకల రామలు మృతి చెందారు. ఆయన అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులతో కలిసి నలుగురు అన్నదమ్ములు స్వగ్రామానికి వచ్చారు. కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులను గ్రామంలోనే ఉంచి అన్నదమ్ములు నలుగురు మంగళవారం కారులో తిరిగి సూరత్‌కు బయలుదేరారు. రాత్రికి బెరంగాబాద్ చేరుకోగా కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. దీంతో వాహనంలో ఉన్న నలుగురు అక్క డికక్కడే మృతి చెందారు. విషయం తెలిసి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

విద్యారంగ ప్రగతిని ప్రస్పుటించాలి

తెలంగాణ విజయోత్సవాలపై సమీక్ష
అధికారులకు మంత్రి సబత ఆదేశాలు

హైదరాబాద్,మే24(యదార్థవాది) తెలంగాణ విద్యారంగంలో గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రజలోకి తీసుకెళ్లాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో విద్యాశాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆవరణల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21 రోజుల పాటు విద్యారంగంలోని విజయాలకు సంబంధించి పిస్తుత ప్రచారం నిర్వహించాలన్నారు. 20ని నిర్వహించే 'తెలం గాణ విద్యా దినోత్సవం' విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల నుంచి పీజీ కళాశాల వరకు అన్ని విద్యాసంస్థల్లో సభలు, సమావేశాలు నిర్వహించి విజయాలను వివరించాలని సూచించారు. సర్కారు పాఠశాలకు సకల హంగులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన 'మన ఊరు ? మన బడి', 'మన బస్తీ మన బడి' కింద నకల పనులతో అదనపీకరించిన ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేందుకు పిర్యాట్ల చేయాలని సూచించారు. తొలి విడతలో రూ.3,497.62కోట్లతో 9,123 న్యూశన 12 అంశాలను ప్రాతి పదికగా తీసుకొని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిది ద్దుతున్నామని చెప్పారు. దశల్లో ఉత్పాదలో భాగంగా 10వేల గ్రంథాలయాలను, 1,600 డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఒకే రోజున ప్రారంభించేందుకు పిర్యాట్లు చేయాలని సూచించారు. రూ.1908కోట్లు ఖర్చు చేసి 30లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాలలు పునఃప్రారంభం నాటికి విద్యా ర్థులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా రూ.60కోట్లు వెచ్చించి 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తు న్నామని, వీటిని పాఠశాలలు పునఃప్రారంభం నాటికి విద్యార్థు లకు అందేలా వారలు తీసుకోవాలని ఆదేశించారు. 2లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.10కోట్లు ఖర్చుతో ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న 26లక్షల మంది విద్యార్థులకు రూ.150 కోట్లు వెచ్చించి ఒక్కో విద్యార్థికి రెండేసి జతల యూనిఫామ్ అంది స్తున్నామని మంత్రి పేర్కొన్నారు. విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, విద్యారంగంపై చెల్చిస్తున్న మొత్తాన్ని పెట్టుబడిగా భావిస్తోందని మంత్రి తెలిపారు. సమావే శంలో పాఠశాల విద్యా సంచాలకులు దేవసేన, అధికారులు రమేశ్, జయపుర, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ కాషాయీకరణ కుదరదు

రాజ్యాంగ ప్రకారం నడుచుకోవాల్సందే
పూటుగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి దిశె

బెంగళూరు,మే24(యదార్థవాది): కర్ణాటకలో శాంతి భద్రతల పరిస్థితి పై ఉప ముఖ్యమంత్రి దీకే శివకుమార్ (ఉప , ిూంత్రిత్వ జీవీవీవీ) పోలీస అధికారులను పెచ్చరించారు. పోలీస శాఖను కాషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహించేది లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని తమ చెప్పుచేతుల్లోకి తీసుకునేందుకు ఎవర్నీ అనుమతించం. పోలీస అధికారుల 3,4 ప్రాంతాల్లో తమ ఎజెండాను పైకి తెచ్చారు. యూనిఫాం తీసేసి రాజకీయ పార్టీల దుస్తులు ధరించి, పోలోలకు పోజులిచ్చారు. ఇది ఫూర్తిగా రాజ్యాంగవిరుద్ధం అని దీకే బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. పోలీస శాఖ ఉన్నతాధికా రులతో దీకే మంగళవారంనాడు జరిపిన సమావేశంలోనూ ఈ అంశాన్ని కీలకంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీకేపీ హరుంలలో కొన్ని ఘటనలు జరిగాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస శాఖను కాషాయీకరణ చేసే ఎలాంటి ప్రయత్నాలు సహించేది లేదని సమావేశంలో ఆయన హెచ్చరిం చారు. పోలీస శాఖను కాషాయీకరణం చేద్దామనుకునేటు వాంటి వారెవరైనా? మా ప్రభుత్వంలో ఇలాంటివి సాగనీయం. మంగళూరు, బీజాపూరు, బాగల్‌కోట్‌లలో మీరు కాషాయ దుస్తులు ధరించి పోలీస్ శాఖను ఏవిధంగా అవమానించారో నాకు తెలుసు. దేశాన్ని మీరు గొరవించరదలచుకుంటే జాతీయసాకతంలో పనిచేయండని దీకే పెచ్చరించారు. పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో అదివునల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాంరు అధికా రుల ప్రమేయాన్ని ప్రస్తావిస్తూ, పోలీస శాఖ ఎంత చెడుపోయి పనిందో చూడండని పోలీస ఉన్నతాధికారులను ఈ సమావే శంలో దీకే నిలదీశారు. మంత్రివర్గ విస్తరణపై బుధవారంనాడు మీడియా సమావేశంలో దీకే శివకుమార్ స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి సంబంధించిన అంశమని, ఆయన అధికార పరిధిలోకి వస్తుందని చెప్పారు.దీనిపై సమాధానం చెప్పగలిగేది ఆయన మాత్రమేనని, ఆయనకే కలుసు కొమ్మని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా దీకే చెప్పారు.

జిల్లాలోని కొన్నాళ్లుగా స్థిబ్దుగా ఉన్న రాజకియాల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ జోష్ పెంచారు. తాండూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేది నేనే గెలిచేది నేనే అంటూ రాజకీయాలను వేడెక్కించారు. తనపై విమర్శలు చేసిన వాళ్లకు ధీటుగా జవాబిస్తామని అంటూనే ఒక గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరిన వలస నేతలను ప్రజలు తిరస్కరిస్తారని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాంటివి టీఆర్ఎస్ పార్టీలో కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వాఖ్యలు, సర్వేలు తనకే అనుకూలంగా ఉన్నాయని తాండూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో తనకు ఎదురేలేదని పోటీపై మహేందర్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బుధవారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంత మంది తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని, అలాంటి వారికి ధీటుగా బదులిచ్చే సమయం ఆసన్నమైందన్నారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా తప్పుడు ఆరోపణలకు అన్నింటి లక్కలు తలుస్తామన్నారు. మంత్రిగా ఉన్నప్పుడే దాదాపు రూ. రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో గ్రామ గ్రామానికి, పట్టణంలో పర్యటించి ఇన్నేళ్లలో తాను చేసిన ప్రతి అభివృద్ధి పనులను జీఓలతో, ప్రోసిడింగ్ లతో ప్రజలకు వివరించి.. విమర్శకుల కళ్లు తెరిపించేలా జవాబిస్తాన్నారు. దీంతో పాటు కొన్నేళ్లుగా తాండూరు ప్రజలను మభ్యపెట్టేలా నేతలు ప్రగల్భాలకు పోతున్నారని అన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు ప్రభుత్వం రూ. 50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిందని గుర్తుచేశారు. కానీ ఇక్కడ కొంత మంది తామే సాధించుకు వచ్చినట్లు గొప్పలు పోతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తరువాతే ఎమ్మెల్యే పదవి కాలం చివరి దశలో ఉండగా టీడీపీ నుంచి టీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని మహేందర్ రెడ్డి గుర్తుచేశారు. కారు గుర్తుపైనే గెలిచి టీఆర్ఎస్ పార్టీలోనే మంత్రిగా కొనసాగడం జరిగిందన్నారు. ఎక్కడా కూడ ఒక

గుర్తుపై గెలిచి, మరో పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు. కొందరు ఒక గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరి పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ఎన్నికల సమయంలో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. ఒక గుర్తుపై గెలిచిన నేత ఇప్పుడున్న పార్టీలో సొంత పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యాపారులు, కార్యకర్తలను ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ బషీరాబాద్ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీసీసీ సభ్యులు పట్లొళ్ల నర్సింలు సీనియర్ నాయకులు సిద్రాల శ్రీనివాస్, అజయ్ ప్రసాద్, కౌన్సిలర్ బోయరవి, రాము, నాయకులు బిర్కడ్ రఘు, బిదర్ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెరపై రాణిస్తున్న సిద్ధిపేట కళాకారుడు

సిద్ధిపేట (యదార్థవాది): తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న జాతీయస్థాయి నాటిక పరిషత్ పోటీల్లో చైతన్య కళా భారతి కరీంనగర్ వారి చీకటిపువ్వు నాటిక ఎన్నో ఉత్తమ ప్రదర్శన అవార్డులు గెలుచుకుంది. ఇందులో సిద్ధార్థ పాత్రలో నటించిన సిద్ధిపేట కు చెందిన రంగస్థల, రేడియో, టీవీ, సినిమా నటుడు గిరిబాబు దేవులపల్లి వరుసగా లింగరావుపాలెం, నరసరావుపేట గూడూరు, గుడివాడ, దర్శి ప్రాంతాల్లో జరిగిన జాతీయ స్థాయి నాటిక పోటీల్లో అద్భుతమైన నటన కనబరిచి వరుసగా 5 చోట్ల ఉత్తమ జ్యూరీ బహుమతులు గెలుచుకున్నారు. చిన్నప్పటి నటన పట్ల ఆసక్తితో నిజం కాలేజి లో థియేటర్ ఆర్ట్స్ కోర్స్ పూర్తి చేసి ఇప్పటివరకు 100 పైగా నాటక ప్రదర్శనలు చేసి పలువురి నాటక పెద్దలందరితో ప్రశంశలు అందుకుంటున్నాడు. ఆకాశవాణి హైదరాబాద్ లో రేడియో నాటకాలు చేస్తున్నాడు. అలాగే స్టార్ మా లో ప్రసరమయ్యే గృహలక్ష్మి సీరియల్, ఈటీవీ గీతగోవిందం సీరియల్ లో నటించి పలువురు ప్రశంసలు అందుకున్నాడు... ఒక ఎమోషనల్ ఫ్యామిలీ కథతో తెరకెక్కిన జామెట్రి బాక్స్ అనే సినిమా లో చేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు... రంగస్థల కళాకారుడిగా ఎన్నో నాటకాలు చేస్తూ సినిమాల్లో అవకాశం ఎదురుచూస్తూ ఉన్నాడు.అవకాశం వస్తే ఒక మంచి క్యారెక్టర్ నటుడిగా తనని తాను నిరూపించుకోవాలని ఎదురుచూస్తూ ఉన్నాడు.

బాగ్దాద్‌లో.... హోంమంత్రి మహమూద్ అలీ పర్యటన

హైదరాబాద్, మే 24 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో బుధవారం రాయబారి ప్రశాంత్ పీస్‌ను కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఇరాక్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం గురించి చర్చించారు. సాంస్కృతిక మార్పిడి వాణిజ్య సంబంధాలు వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై మాట్లాడారు. ఇరు పక్షాలు తమ తమ ప్రాంతాలలో శాంతి, శ్రేయస్సును పెంపొందించడానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. భాగస్వామ్య లక్ష్యాలను సాధించడానికి సహకార మార్గాలపై చర్చించారు. రాయబారి ప్రశాంత్ పీస్ ఈ సందర్భంగా హోం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరాక్ పర్యటన సందర్భంగా తనకు లభించిన ఆతిథ్యానికి హోం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఇరాక్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ

రామడుగు, మే 24 (యదార్థవాది): రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 146 లో గల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ అధ్వర్యంలో గ్రామస్తులు తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 146 లో నాలుగు ఎకరాల 22 గుంటల భూమిని ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు కేటాయించారని అన్నారు. అయితే అందులో 20 గుంటలను పల్లె ప్రకృతి వనానికి కేటాయించగా మిగతా భూమిని అధికార పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకున్నారని అన్నారు. దీనిపై గత ఏడాది కాలనీవాసులు సదరు భూమిని పరిరక్షించాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించగా అధికారులు స్పందించి హద్దులు నిర్ణయించారని, ప్రస్తుతం భూ ఆక్రమణదారులు హద్దులు చెరిపేసి సాగు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణదారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, సుతారి సంఘం జిల్లా నాయకులు చిలుముల శంకరయ్య, కళ్ళపెళ్లి యశోద, చిలుముల లత, చొప్పదండి మల్లమ్మ, కనకం పుష్ప, దుర్గమ్మ, ఎల్లమ్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్...

అవినీతిపై విచారణ చేపట్టాలి

- చైర్మన్ లూటీ చేసిన ప్రజాధనాన్ని రికవరీ చేయాలి
- పార్క్ స్థలం రిజిస్ట్రేషన్ క్యాన్సల్ చేయాలి
- కేంద్ర ప్రభుత్వం నిధులు దారి మళ్లిస్తున్నారు
- బిజెపి కౌన్సిలర్ మందుల నాగరాజు

సంగారెడ్డి, మే 24(యదార్థవాది): ప్రజలు ఇచ్చిన అధికారం అభ సుపాలు చేస్తూ సంగారెడ్డి మున్సిపాలిటీ పరువు తీసిన బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చేర్మెన్ బోంగుల విజయలక్ష్మి తక్షణమే తన పదవిని రాజీనామా చేయాలని బిజెపి కౌన్సిలర్ మందుల నాగరాజు డిమాండ్ చేశారు. మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చేర్మెన్ 10 కోట్ల భారీ అవినీతిని బట్టబయలు చేశారని పేర్కొన్నారు. ప్రజలు కల్పించిన అధికారమును అడ్డం పెట్టు కోని అడ్డ దిడ్డంగా దోచుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో తన బంధువులను నకిలీ ఉద్యోగులుగా నియమించుకోని ఐదు సంవత్సరాలు పని చేయకుండా జీతాలు తీసుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఈ అవినీతికి కారణమైన మున్సిపల్ కమిషనర్ తక్షనమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్క్ స్థలం కబ్జా రిజిస్ట్రేషన్ వెంటనే క్యాన్సల్ చేయాలన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ విధిలైట్ల ఏర్పాటు వార్డుల్లో మంచి నీటి బోర్ల మరమత్తులలో లక్షల రూపాయల నకిలీ బిల్లులు పెట్టీ లూటీ చేసిందని అన్నారు. గడించిన 20 ఎండ్లుగా పట్టణం లో డంప్ యార్డు ఏర్పాటు చేయలేని అసమర్థురాలు మున్సిపల్ చేర్మేన్ అని తెలిపారు. పట్టణ ప్రజల కోసం డంప్ యార్డు స్థలం కేటాయిస్తే మైనార్టీల గ్రేవ్ యార్డుకు కేటాయించడం సరైయింది కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు దారి మళ్లించి తమ పబ్బం గడుపు కొనటం మానుకోవాలని అన్నారు. త్వరలో మున్సిపల్ అవినీతిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టలని కోరారు. ప్రజల సొమ్ము దోచుకున్న మున్సిపల్ చే ర్మెన్ నుంచి రికవరీ చేయాలనీ డిమాండ్ చేశారు.

మద్దిపాటి ఒంటెద్దు పోకడలు

- ద్వారక తిరుమలలో తెలుగుదేశం సీనియర్ నేతల సమావేశం
- రాజమండ్రిలో మహానాడు అనంతరం కార్యాచరణకు శ్రీకారం

ద్వారకాతిరుమల, మే 24 (యదార్థవాది): గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి పంచాయితి కప్పలగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టి గ్రామ కమీటి అధ్యక్షులు సంకురాత్రి శ్రీను ఆయన సోదరులు తెలుగుదేశం పార్టి నాయకులు సంకురాత్రి రాంబాబు ఇంటి సమీపాన తోటలో గోపాలపురం నియోజకవర్గ స్థాయి నాయకులంతా కలసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఈనెల 27.వ తేదిన రాజమండ్రిలో జరిగే మహానాడు కార్యక్రమం మన నియోజకవర్గం స్థాయిలో భారి ఎత్తున 500 కార్లలో వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మన నియోజకవర్గ ఇన్ చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు పనితీరు ఆరు నెలలుగా చూస్తున్నాం అయినా ఆయనలో మార్పులేదు. ఈయన కన్వీనర్ గా వచ్చినప్పటి నుండి సమన్వయ కమిటీని గాని మండల కమిటీలను గాని, నియోజకవర్గ సీనియర్ లీడర్లను గాని పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడ తో బిర్యాని పార్టీలతో మమా అనిపించుకున్నాడు. ఈయన పనితీరుకు విసుగు చెందిన నాయకులు మంగళవారం రాత్రి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈయన పార్టీకి అతీతమని చెబుతాడు కాని సీనియర్ నాయకులను ఏ మాత్రం పట్టించుకోడు. నియోజకవర్గంలో పార్టీ నాశనం అయిపోయిందని వారు ఆందోళన వ్యక్తపరిచారు. సీనియర్ నాయకులుగా పార్టీని ఎలా బ్రతికించాలనే ఆలోచనలతో నియోజకవర్గం లోని తెలుగుదేశం సీనియర్ నేతలు సమావేశం నిర్వహించారు. రాజమండ్రిలో జరిగే మహానాడు కార్యక్రమం అనంతరం నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి చెదిరి పోయిన పార్టీని ఒకే తాటిమీదకు తీసుకొద్దామని తెలుగుదేశం నాయకులు తీర్మానించారు.

ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ విడుదల

మాడుగుల, మే 24(యదార్థవాది) బుధవారం నుంచి శుక్రవారం వరకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆన్లైన్లో బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి.ఇందుకు సంబంధించిన ఉపాధ్యాయుల బదిలీపై ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 25 నుంచి 27 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తారు. 28, 29లో ప్రాథమికంగా సీనియారిటీ జాబితాలు ప్రదర్శించి 30న అభ్యంతరాలు స్వీకరిస్తారు. 31 జూన్ ఒకటవ తేదీల్లో వాటిని పరిష్కరిస్తారు.2,3 తేదీల్లో పాయింట్ల ఆధారంగా తుది సీనియారిటీ జాబితా విడుదల చేస్తారు. 4న ఖాళీలు ప్రదర్శిస్తారు. ప్రధానోపాధ్యాయులు 5,6 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్లు 5,6,7 తేదీల్లో ఎస్జీటీలు 5 నుంచి 8 వరకు ఆప్షన్ ని బుక్ చేసుకోవాలి. అనంతరం 9న హెచ్ఎంలు స్కూల్ అసిస్టెంట్లకు 9 నుంచి 11 వరకు ఎస్జీటీలకు తుది బదిలీ జాబితాలు విడుదల చేస్తారు.

ఎమ్మెల్యే సాక్షిగా చెరువుల కబ్జాలు

లక్ష్మీగూడా కొత్తచెరువును మజ్లిస్ నేతలకు ధారాదత్తం

పల్లె చెరువును చేరబట్టిన ఘనులు

రాజేంద్రనగర్, మే 24(యదార్థవాది): అధికార పార్టీ నేతలు చెరువులను కుంటలను సైతం వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని వీటి వెనక ఓ ప్రజా ప్రతినిధి హస్తముందని ఆరోపణలు వస్తున్నాయని యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ ఆరోపించారు. బుదవారం మైలార్దేవ్పల్లి డివిజన్ లో యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీగూడా లోని కొత్తచెరువును మజ్లిస్ పార్టీ నాయకులకు స్థానిక ప్రజా ప్రతినిధులు దారాదత్తం చేయడం జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా పల్లె చెరువు మొత్తం కబ్జాకు గురవుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే మైలార్దేవ్పల్లి నుండి నుండి దుర్గా నగర్ వరకు నిత్యం ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు పాదా చారులని గత పదేళ్లుగా పలుమారు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతున్న కళ్ళు ఉన్న కబోతులా స్థానిక ఎమ్మెల్యే చూస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. చెరువులు కుంటలు కబ్జాలు కాకుండా ఆయా సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికే రాజు బల్ల శ్రీను శ్రీనివాస్ యాదవ్ సిద్దు శ్రీనివాస్ యాదవ్ ముదిరాజ్ జ్ఞానేశ్వర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కమ్యూ నిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ

మధిర, మే 24 (యదార్థవాది): పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 26వ వర్ధంతి బుధవారం గిరి ప్రసాద్ స్వగ్రామమైన తొండల గోపవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ స్మారక స్తూపానికి, విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అధ్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వుట్ల కొండలరావు, సిపిఐ మధిర పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనేయులు, ఏఐటియుసి డివిజన్ నాయకులు చెరుకూరి వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, అప్పారావు, జిల్లా బ్రహ్మం, వుట్ల కామేశ్వరరావు, గోపి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ప్రపంచ విత్తన కేంద్రంగా తెలంగాణ

వ్యవసాయ విశ్వ విద్యాలయంలో విత్తన మేళా - 2023 ప్రారంభం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

రాజేంద్రనగర్ది, మే 24(యదార్థవాది) తెలంగాణాని ప్రపంచానికే విత్తన భాండాగారంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇప్పటికీ రాష్ట్రం కొన్ని రకాల విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నదని భవిష్యత్తులో దీన్ని అధిగమించాలన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ లో నిర్వహించిన విత్తన మేళా - 2023 ని ఆయన ప్రారంభించారు.కోంత మంది రైతులకి లాంఛనంగా విత్తనాలు అందించారు. అనంతరం మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు.సాగునీటి వసతి పెద్ద స్థాయిలో కల్పిస్తున్నామన్నారు.ఇప్పుడు తెలంగాణ అంతట నీళ్ళే కనపడుతున్నాయన్నారు. తెలంగాణ ప్రాంతం విత్తనోత్పత్తికి చాలా అనుకూల మైందన్నారు. రైతాంగం ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణలో తయారయ్యే విత్తనాలకి ఇతర ప్రాంతాల్లో విపరీతమైన ఆదరణ ఉందన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ప్రపంచానికంతటికి విత్తనాలు సరఫరా చేసే స్థితికి చేరుకోవాలని నిరంజన్ రెడ్డి సూచించారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా భూవనరులు పెరగవన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. తదనగుణంగా పరిమిత

భూవనరుల్లోనే అధునాతన టెక్నాలజీలని వినియోగించి భూసారాన్ని పరిరక్షిస్తూనే అధిక ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించాలన్నారు. అదేవిధంగా రసాయనిక ఎరువులు క్రిమిసంహారకాల వినియోగం తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలని మంత్రి సూచించారు.ఈ విషయాలపై శాస్త్రవేత్తలు రైతులకి నిరంతరమూ అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పశుపోషణకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆహార శుద్ధి పరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక ఫుడ్ ప్రొసెసింగ్ జోన్ ల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ విత్తన మేళా లో పిజెటిఎస్ఏయు తో పాటు ఐసిఎఆర్ అనేక జాతీయ రాష్ట్రస్థాయి సంస్థలు వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు స్టాల్స్ ని ఏర్పాటు చేశాయి. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రదర్శనలను తిలకించి విత్తనాలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన సంస్థ కార్పోరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వర రావు ఎమ్మెల్సీ సురభి వాణి దేవి వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ కే. హనుమంతు ఐఎఎస్ పిజెటిఎస్ఎయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధీర్ కుమార్ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.వెంకటరమణ డాక్టర్ సుధారాణి డాక్టర్ పి. జగన్ మోహన్ రావు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల కేంద్రంలో పెద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ధర్నా చేసి ఆందోళన చేపట్టడం జరిగింది. దీనికి మద్దతుగా అఖిలపక్ష నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వమని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు 50 శాతం కూడా వడ్ల కొనుగోలు జరగలేదని అన్నారు.ధాన్యాన్ని తూకం వేసి వారం రోజులు గడిచిన కూడా ఇప్పటికి రైస్ మిల్లుకు పంపలేదన్నారు. లారీలు రాక,అకాల వర్షాలతో రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,అకాల వర్షాలతో వడ్ల తడిని మొలకలు వచ్చి రైతులు బాధలో ఉంటే తరుగు పేరుతో రైతులను మళ్ళ పరిచరం జరుగుతుందని ధ్వజమెత్తారు.రెండు నెలలు గడుస్తున్నా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేయడంలేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీని అందజేసిన మంత్రి సబిత

బాలాపూర్, మే 24 (యుదార్థవాది): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి చ డివిజన్ నాదర్ గుల్ కమ్మగూడ కు చెందిన పి. పద్మలకు చికిత్స కొరకు సీఎంఆర్ఎఫ్ నుండి లక్షన్నర రూపాయల ఎల్ ఓసీని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాధితురాలికి అందజేశారు. జిబీవల రోడ్డు ప్రమాదంలో పద్మలకు రెండు కాళ్లకు ఫ్యాక్చర్ అయి ఆసుపత్రిలో చేరగా ఆపరేషన్ కోసం మూడు లక్షలు అవుతుందని తెలుపగా స్థానిక టీఆర్ఎస్ నాయకుల సహకారంతో మంత్రిని సంప్రదించగా వెంటనే ఎల్ ఓ సీని మంజూరు చేయించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు టీమిడి జంగారెడ్డి, తుపాకి రెడ్డి. టీఏ సెల్ అధ్యక్షుడు కోటగిరి జంగయ్య, మాజీ కౌన్సిలర్ ఇంద్రవెల్లి యాదయ్య, 27వ డివిజన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 29న.. బిఎల్ఆర్ క్రికెట్ లీగ్

ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో పోటీలు

సైనిక్ పురి, మే 24 (యుదార్థవాది): బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బందారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేది సోమవారం కాప్రా ,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధి శ్రీరంకాశారులకు బి ఎల్ ఆర్ క్రికెట్ లీగ్ స్థానిక ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి బైర నవీన్ గౌడ్ తెలిపారు. మ్యాచ్ పాల్గొనే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని పేర్కొన్నారు.మొదటి బహుమతి రూ.50 వేలు ద్వితీయ బహుమతి 25 వేల రూపాయల నగదు బహుమతులు వెల్లడించారు.జట్లు పేర్లను ఈ నెల 28 సాయంత్రం 6 గంటల వరకు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్దిలపాలెంలో చలివేంద్రం ఏర్పాటు

విశాఖపట్నం, మే 24 (యుదార్థవాది): వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న కారణంగా బుధవారం తూర్పు నియోజకవర్గం మద్దిలపాలెం టీజేపీ మండల అధ్యక్షులు పోతల సత్యనారాయణ ఆధ్వర్యంలో మజ్జి నరహరి కేంద్రాన్ని టీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ ఎండ వేడిమి నుంచి ప్రజలను కాపాడడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించిన పోతిన సత్యనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం కన్వినర్ రాజా మురళీమోహన్ రాజు, కనకాల పాపారావు, వెంకటలక్ష్మి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు నిధుల కొరత: దీటి

ప్రజా ప్రతినిధులు స్పందించాలని డిమాండ్

ముస్తాబాద్, మే 24 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది.ఇదే విషయమై సంబంధిత కాంట్రాక్టర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి నర్సింలు అరా తీయగా ఆరు లక్షల పైచిలుకు నిధులు మంజూరయ్యాయని అంతవరకే నిర్మాణ పనులు చేశామని కాంట్రాక్టర్ తెలిపారని నర్సింలు అన్నారు.ముస్తాబాద్ మండలానికి నాలుగు అంగన్వాడి కేంద్రాలు మంజూరు కాగా నిధుల కొరతతో అన్ని కేంద్రాలు సగంలోనే నిలిచిపోయాయని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని పసిపిల్లల విషయంలో మానవత దృక్పథంతో స్పందించాలని డిమాండ్ చేశారు. వివరణ ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలు పూర్తికాగానందన ప్రభుత్వ పాఠశాలలోని వారి అనుమతితో ఒక గదిని తీసుకొని తాత్కాలికంగా అంగన్వాడి సెంటర్ నిర్వహిస్తున్నామని నిధులు సమకూర్చి త్వరగా అంగన్వాడి కేంద్రాలు పూర్తిచేస్తే బాలింతలకు పసిపిల్లల విషయంలో మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది.

ఎల్ఓసీని అందజేసిన మంత్రి సబిత

బాలాపూర్, మే 24 (యుదార్థవాది): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి చ డివిజన్ నాదర్ గుల్ కమ్మగూడ కు చెందిన పి. పద్మలకు చికిత్స కొరకు సీఎంఆర్ఎఫ్ నుండి లక్షన్నర రూపాయల ఎల్ ఓసీని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాధితురాలికి అందజేశారు. జిబీవల రోడ్డు ప్రమాదంలో పద్మలకు రెండు కాళ్లకు ఫ్యాక్చర్ అయి ఆసుపత్రిలో చేరగా ఆపరేషన్ కోసం మూడు లక్షలు అవుతుందని తెలుపగా స్థానిక టీఆర్ఎస్ నాయకుల సహకారంతో మంత్రిని సంప్రదించగా వెంటనే ఎల్ ఓ సీని మంజూరు చేయించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు టీమిడి జంగారెడ్డి, తుపాకి రెడ్డి. టీఏ సెల్ అధ్యక్షుడు కోటగిరి జంగయ్య, మాజీ కౌన్సిలర్ ఇంద్రవెల్లి యాదయ్య, 27వ డివిజన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 29న.. బిఎల్ఆర్ క్రికెట్ లీగ్

ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో పోటీలు

సైనిక్ పురి, మే 24 (యుదార్థవాది): బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బందారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేది సోమవారం కాప్రా ,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధి శ్రీరంకాశారులకు బి ఎల్ ఆర్ క్రికెట్ లీగ్ స్థానిక ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి బైర నవీన్ గౌడ్ తెలిపారు. మ్యాచ్ పాల్గొనే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని పేర్కొన్నారు.మొదటి బహుమతి రూ.50 వేలు ద్వితీయ బహుమతి 25 వేల రూపాయల నగదు బహుమతులు వెల్లడించారు.జట్లు పేర్లను ఈ నెల 28 సాయంత్రం 6 గంటల వరకు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్దిలపాలెంలో చలివేంద్రం ఏర్పాటు

విశాఖపట్నం, మే 24 (యుదార్థవాది): వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న కారణంగా బుధవారం తూర్పు నియోజకవర్గం మద్దిలపాలెం టీజేపీ మండల అధ్యక్షులు పోతల సత్యనారాయణ ఆధ్వర్యంలో మజ్జి నరహరి కేంద్రాన్ని టీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ ఎండ వేడిమి నుంచి ప్రజలను కాపాడడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించిన పోతిన సత్యనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం కన్వినర్ రాజా మురళీమోహన్ రాజు, కనకాల పాపారావు, వెంకటలక్ష్మి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు నిధుల కొరత: దీటి

ప్రజా ప్రతినిధులు స్పందించాలని డిమాండ్

ముస్తాబాద్, మే 24 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది.ఇదే విషయమై సంబంధిత కాంట్రాక్టర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి నర్సింలు అరా తీయగా ఆరు లక్షల పైచిలుకు నిధులు మంజూరయ్యాయని అంతవరకే నిర్మాణ పనులు చేశామని కాంట్రాక్టర్ తెలిపారని నర్సింలు అన్నారు.ముస్తాబాద్ మండలానికి నాలుగు అంగన్వాడి కేంద్రాలు మంజూరు కాగా నిధుల కొరతతో అన్ని కేంద్రాలు సగంలోనే నిలిచిపోయాయని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని పసిపిల్లల విషయంలో మానవత దృక్పథంతో స్పందించాలని డిమాండ్ చేశారు. వివరణ ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలు పూర్తికాగానందన ప్రభుత్వ పాఠశాలలోని వారి అనుమతితో ఒక గదిని తీసుకొని తాత్కాలికంగా అంగన్వాడి సెంటర్ నిర్వహిస్తున్నామని నిధులు సమకూర్చి త్వరగా అంగన్వాడి కేంద్రాలు పూర్తిచేస్తే బాలింతలకు పసిపిల్లల విషయంలో మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది.

ముస్తాబాద్ మండల కేంద్రంలో పెద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ధర్నా చేసి ఆందోళన చేపట్టడం జరిగింది. దీనికి మద్దతుగా అఖిలపక్ష నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వమని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు 50 శాతం కూడా వడ్ల కొనుగోలు జరగలేదని అన్నారు.ధాన్యాన్ని తూకం వేసి వారం రోజులు గడిచిన కూడా ఇప్పటికి రైస్ మిల్లుకు పంపలేదన్నారు. లారీలు రాక,అకాల వర్షాలతో రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,అకాల వర్షాలతో వడ్ల తడిని మొలకలు వచ్చి రైతులు బాధలో ఉంటే తరుగు పేరుతో రైతులను మళ్ళ పరిచరం జరుగుతుందని ధ్వజమెత్తారు.రెండు నెలలు గడుస్తున్నా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేయడంలేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపుకు చర్యలు..

"రైతులకు ఇబ్బందిలేకుండా చూసే బాధ్యత మాదే

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని, మే 24 (యుదార్థవాది): అరుగాలం కష్టపడి పంట పండించే రైతులు పంట అమ్ము కోవడంలో అందోళన చెందవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బుధవారం మంథనిలోని మార్కెట్ యార్డును సందర్శించిన ఆమె పోలీసుల సహకారంతో లారీల్లో ధాన్యం తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం లారీల కొరత ఉన్న క్రమంలో ఇసుక లారీలను ఆపి వాటిలో ధాన్యం తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.మంథనిలో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిబీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా అప్రమత్తం చేయడం జరిగిందని, అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని సైతం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం అదేశాలు జారీ చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రభుత్వ రంగానికి పెద్దపీట వేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో ఈసారి వర్షాకాలం, యాసంగి సీజన్‌లలో పంట దిగుబడి పచ్చిందని,ఈ ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత తమదేనని,ఇందుకు అందరి సహకారం అందించా లన్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా అన్ని మండలాల ప్రజలకు రాకపోకలకు అనుకూలంగా ఉండేటి హైదరాబాద్ వనస్థలిపురం హాస్పిటల్. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న కొందాపూర్ ఏరియా హాస్పిటల్ ఉన్నది. అక్కడికి ధాన్యం తూకం చేసే విషయంలో హమాలీలు ముందుకు వచ్చి రాత్రి సమయంలో సైతం కాంటా పెడుతామని అనడం అభినందన నీయమన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతం కృషి చేస్తూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ రైతులు పండించిన పంటలో చివరి గింజను కొనుగోలు చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అమె అన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రైతులు అందోళన చెందవద్దని, అందుగా టీఆర్ఎస్ ప్రభుత్వం, తాము ఉన్నామని, నకాలంలో ధాన్యం తరలిస్తామన్నారు. ఆయా మిల్లర్లతో మాట్లాడి ధాన్యం దించుకునే విధంగా మాట్లాడటం జరిగిందని, అలాగే మిగిలిన ధాన్యం వెంకటాపూర్, మంథనిలోని గోదాంలలో నిల్వ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అమె తెలిపారు.

అత్యవసర పనులకు ప్రాధాన్యత

జిపిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, మే 24 (యుదార్థవాది): విశాఖ నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిపిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జోన్ 5, 3 లోని కైలాసపురం, సెలిగ్రామపురం, వీఏఐ కాంప్లెక్స్, ఆదుపు నగర్, శ్రీనివాస నగర్, ఏఎసిఆర్ నగర్, మురళి నగర్, మారవధార తో పాటు శివాజీ పార్కు, బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అలాగే నగరంలో ధ్వనుల రహదారులతో పాటు వీధి రోడ్లలో పారిశుద్ధ్య పనుల పక్కాగా జరగాలన్నారు. చాలా రోడ్ల వీధి, రోడ్లలో వ్యర్థాలు కనిపిస్తున్నాయని, ఆయా సచివాలయాల పరిధిలోని శానిటరీ కార్మికుల వీధినిని వ్యర్థాలపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలి ఆదేశించారు. తదుపరి శివాజీ పార్కు ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్కు అసోసియేషన్ సభ్యులు మరుగుదొడ్లు, నడక మార్గం, తాగునీరు, విద్యుత్తు సమస్యలు శివాజీ పార్క్ లో ఉన్నాయని వాటిని పునరుద్ధించాలని కమిషనర్ కు తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ అత్యవసర పనులు తర్వతగతిన చెపట్టేందుకు టెండర్లను పిలవాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.అనంతరం బీచ్ రోడ్ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను సందర్శించి పనులను పరిశీలించారు. దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు త్వరగా చేపట్టి ప్రజలకు స్విమ్మింగ్ పూలును అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే స్విమ్మింగ్ పూల నిర్వహణకు అవసరమైన సామగ్రి అంతా సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ వివాయలక్ష్మి, డిడిసిపి రామోదర్ రావు, పర్యావేక్షిక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహకి ఇంజనీర్ సుధాకర్, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసాగా కళ్యాణ లక్ష్మి

దేవరుప్పుల, మే 24 (యుదార్థవాది): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని సర్పంచ్ తుమునూరి రమాదేవి పుష్పగుచ్ఛం చేశారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు షేక్ ఇమాంబి, ధరావత్ వల్లు చిట్టలోయిన ధనమ్మ, జోగు నర్మద లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాల మేరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం అలోచించలేదని.. ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేది కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆడపడుచులకు అండగా ఉంటు వారి పిల్లల పెళ్లిళ్లకు లక్ష నూట పదహారు రూపాయలు అందించి వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఎళికె ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,టీఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య, మండల రైతు కో-ఆర్డినేటర్ తుమునూరి నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, నాయకులు ధరావత్ దాను, షేక్ కమాల్,విఆర్ఏ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ

- నూతన కోర్ట్ ఏర్పాటు కోసం భవన పరిశీలన
- గ్రంథాలయ ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, మే 24 (యుదార్థవాది): ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జిన్నారంలోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పట్టాదీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం 16 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న గ్రంథాలయం ప్రహరీ గోడ, మరమ్మతు పనులకు, 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలానికి నూతనంగా మంజూరైన కోర్టు ఏర్పాటు కోసం గ్రామంలోని పాత జిల్లా పరిషత్ హై స్కూల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ప్రతి రైతు ఆర్థిక అభ్యున్నతి సాధించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో విత్తనాల కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి వేచిచూసే పరిస్థితులు ఉండేవని అన్నారు. కోర్టుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిబీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డిని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పుస్తేమట్టేలు అందజేసిన కరీంనగర్ డెయిరి

చిగురుమామిడి, మే 24 (యుదార్థవాది): మండలంలోని నావబుపేట గ్రామానికి చెందిన కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తిదారుడు వరుకోలు సారమ్మ సాయుల్య కూతురు శిరీష వివాహానికి పాలకవర్గం ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుళ్ళ రవి, సూపర్ వైజర్ సీత రవి యాదవ్,పాలకవర్గ సభ్యులు పోతారవేని రాజయ్య,గుళ్ళ నారాజు,దెవెల్ల రాజయ్య, మర్రి బాలయ్య, కార్పొరేట్ ధర్మేందర్‌సింగ్,కాశవేని రాయయ్య,వేందర్ సింగ్, కోతి సదయ్య,కార్యదర్శి కుంభం త్రీనివాస్, ఆఫీస్,కొక్కిర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన

రామడుగు, మే 24 (యుదార్థవాది): రామడుగు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన నిర్మాణం పూర్తయి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు ప్రారంభం చేయక పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని అద్దెకు నడుపుతున్నారు. అందులో పనిచేసే ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లకు ఎలాంటి సౌకర్యాలు లేవని కనీసం తాగునీరు, ఫ్యాన్లు, బాత్రూంల సౌకర్యం కూడ లేదని వాపోతున్నారు. అద్దె భవనంలో కిరాయి చెల్లిస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పల్లె దవాఖాన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరు కుంటున్నారు.

పేద యువతి పెళ్లికి సాయం

ధర్మారం, మే 24 (యుదార్థవాది): మండలంలోని నంది మేదారం గ్రామానికి చెందిన తల్లి తండ్రి లేని నిరుపేద యువతి భోరే రజిత వివాహానికి ఎల్.యం.కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్‌చన్ కొప్పుల స్నేహలత తక్కర్ జోడై ఆకీద్దుంది,రతత పెళ్లికి అండగా పది వేలు రూపాయలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఎంపీటీసీలు మిట్ట తిరుపతి,కట్టనరోజాస్వామి,ఏఎంసిడైరెక్టర్‌దుంచర్లవృద్ధయ్య నాయకులు మగ్గిడి రమేష్, ధర్మాజి నరేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రామడుగు, మే 24 (యుదార్థవాది): 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెడ్డి కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇతర రెడ్డి సంఘాల డిమాండ్ల సాధన కోసం అన్ని రెడ్డి ఉద్యమ సంఘాలను కలుపుకొని రెడ్డి సంఘాల జక్కవేడిక ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల జూన్ 6 న తలపెట్టిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనం గోడ పత్రిక (వాల్ పోస్టర్)ను దేశాభక్ష పల్లి, దత్తోజిపల్లి, వెంకట్రావు పల్లి గ్రామాలలో జక్కవేడిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి బందుపులు అందరూ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 6 వేల కోట్లతో నట్టబద్రతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు బందేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించాలని, పేద రెడ్డిలకు విదేశీ విద్యా నిధిని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్య భద్రతతో పాటు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. రెడ్డిల పాక్కుటను, ప్రభాన డిమాండ్లను అమలు పరచకుండా నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు త్రీనివాస్ రెడ్డి, వేముగోపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బండ ఆజయ్ రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా రెడ్డి సంఘం నాయకులు శరత్ చంద్ర రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు సుగుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అనంత రెడ్డి, మల్లారెడ్డి, త్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్

అడ్డగూడూరు మే 24(యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సి.ఎం. కప్ లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగే క్రీడలలో భువనగిరి క్రీడా ప్రాంగణంలో అడ్డ గూడూర్ కబడ్డీ టీంకు కబడ్డీ క్రీడా దుస్తూలను బహుకరించి, అవిష్కరించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపెల్లి మహేందర్ నాథ్, అడ్డగూడూర్ వైస్ ఎం.పి.పి దైద పురుషోత్తం రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ఆడాలని వారికి ఎల్లవేళలా సహాయ సహకరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటి లు మోత్కూర్ యాదయ్య, బోనాల మహేష్, భారత రాష్ట్ర సమితి నాయకులు సూరారం రాజు చిప్పలపెల్లి నరేందర్ సూరారం సవీన్ కుమార్ క్రీడాకారులు లోడంగి శ్రీకాంత్ మొల్కపూరి ప్రశాంత్ ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన జనసేన నేతలు

కోరుకొండ మే 24 (యదార్థవాది) రాజా నగరం మండలం, పాత తుంగపాడు గ్రామానికి చెందిన జనసైనికుడు శివ కృష్ణకు జనసేన నేతలు నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేస్తూ జనసేన పార్టీ తరుపున ఆర్థిక సహాయం అందించిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్. అలాగే పాతతుంగపాడు గ్రామలో జనసేన పార్టీ తరుపున వార్డ్ మెంబెర్ గా పోటీచేసిన లంకపల్లి నారాయణమూర్తి తండ్రి లంకలపల్లి సూర్యచంద్రం గత కొన్నిరోజుల క్రితం అపరేషన్ చేయించుకున్నారని వార్త స్థానిక జనసైనికులు ద్వారా తెలుసుకున్న గురుదత్ ప్రసాద్ వారిని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం రాజానగరం మండల జనసేన పార్టీ కో-కన్వీనర్ నాగవరుపు భానుశంకర్,మరుకుర్తి శ్రీను లంకపల్లి నారాయణమూర్తి, గటి చిన్న, కోడె రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ కంపుకు మోక్షమెప్పుడో!

నెలలు గడుస్తున్నా కొలిక్కి రాని సమస్య
వెదజల్లుతున్న దుర్వాసన అనారోగ్య పాలవుతున్న ప్రజలు

రాజేంద్రనగర్ మే 24(యదార్థవాది) సర్కిల్ పరిధిలోని జనచైతన్య కాలనీ ఫేస్ 2 ప్రధాన రహదారిపై కొన్ని నెలలుగా మురుగునీరు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుందని దీనికి తోడు ప్రజలు అనారోగ్య పాలవుతు అసుపత్రుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురించిందని స్థానికులు అంటున్నారు.ఈ దారిలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. ఓట్ల కోసం వచ్చే ప్రజా ప్రతినిధులు నేడు తూతూ మంత్రంగా పర్యటనలు చేస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇష్టానుసారంగా రోడ్డు తవ్వకాలు

రాజేంద్రనగర్ మే 24(యదార్థవాది) అల్కాపుర్ రోడ్డు నంబర్ 21 ఇష్టానుసారంగా బీటీ రోడ్డు తవ్వకాలు.ఈ మధ్య కాలంలోనే నూతన రోడ్డు పనులను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు చేపట్టిన సంగతి తెలిసిందే.అయితే మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే సదరు భవన నిర్మాణ బిల్డర్ రోడ్డును తోవ్వి పైప్ లైన్ వేస్తున్నారని స్థానికులు తెలిపారు.ఇలా రోడ్డును తవ్వడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతుందన్నారు స్థానికులు. ఇలాంటి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

దివ్యాంగులకు ఆర్టీసీ పాసులు

మణికొండ మే 24 (యదార్థవాది) మణికొండ మున్సిపల్ పరిధిలోని దివ్యాంగులకు పీహెచ్సీ వారికి ఉచిత బస్ పాస్ లు అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్సీ వారి ప్రయాణ సౌకర్యం కోరకు తన వంతుగా బస్ పాస్ లను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు తదితరులు ఉన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిడ్ మానేరు కుడి కాలువ ద్వారా గోదావరి జలాలతో సైదాపూర్ మండలం నన్యశ్యామలం అయిందని, మొలంగూర్ నుండి హైదరాబాద్ వెళ్ళు డబుల్ రోడ్ నిర్మాణం, ప్రతి గ్రామాల్లో సీసీ రోడ్లు, మిషన్ భగీరథతో ఇంటి ఇంటికి నీరు అందిచడం జరుగుతుందని, తెలంగాణ ఉద్యమం సమయంలో పోరాట స్ఫూర్తి నింపిన మండలం సైదాపూర్ అని గుర్తు చేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అని ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్య పరిచేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశంలో పిలుపునిచ్చారు.. కరీంనగర్ జిల్లాలో 2 లక్షల 50 వేల పార్టీ సభ్యత్వం కలిగి రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ మన కార్యకర్తల సంక్షేమం విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అగ్ర భాగాన ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా అందించడంతోపాటు ఆపదలో అండగా ఉంటున్నామని తెలిపారు.. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి.వి రామకృష్ణ రావు మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్షణ్ రావు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానికి మాతృవియోగం

స్వగ్రామం గుండ్లసింగవరంలో
ముగిసిన అంత్యక్రియలు
హాజరైన ప్రముఖులు

బనగానపల్లె మే 24(యదార్థవాది) బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి పుల్లమ్మ (90) అనారోగ్య కారణంగా కర్నూలులోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి చనిపోయారు. గత కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. వయసు ఎక్కువ కావడంతో కోలుకోలేకపోయారు. గత రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందారు. ఆమె మృతితో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డిలు శోకసంద్రంలో మునిగిపోయారు. కి.శే పుల్లమ్మ మృతదేహాన్ని బుధవారం ఉదయం కర్నూలు నుంచి నేరుగా తమ స్వగ్రామమైన అవుకు మండలం గుండ్లసింగవరంలో తీసుకవెళ్లి అక్కడే గ్రామశివారులోని స్మశాన వాటికలో సాయంత్రం గంటలకు దహణ సంస్కారాలు చేశారు. అంత్యక్రియల్లో స్మశాన వాటిక వరకు పాణ్యం, బనగానపల్లె ఎమ్మెల్యేలు కాటసాని రామభూపాలరెడ్డి, కాటసాని రామిరెడ్డిలు తామే స్వయంగా పాడే మోసి తమ మాతృమూర్తి రుణం తీర్చుకున్నారు. అంతకు ముందు ఆమె మృత దేహాన్ని గుండ్లసింగవరంలోని కాటసాని రామిరెడ్డి ఇంటి ముందు ప్రజల సందర్భ నార్థం ఉంచారు. స్వర్గీయ పుల్లమ్మ మృతితో కాటసాని కుటుంబీకులు పాణ్యం ఎమ్మెల్యే , టీటీడీ పాలక మండలి సభ్యుడు కాటసాని రామభూపాలరెడ్డి,ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, వారి తనయుడు కాటసాని శివనరసింహరెడ్డి, వైకాపా బనగానపల్లె , అవుకు మండల ఇంచార్జ్ లు కాటసాని ప్రసాద రెడ్డి, కాటసాని తిరుపాలరెడ్డి, కాటసాని చంద్ర శేఖర్ రెడ్డి, కాటసాని ఓబులరెడ్డి, కాటసాని రమాకాంత రెడ్డి, కాటసాని వెంకటేశ్వర రెడ్డిలు ఆమె మృతి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి మృతదేహం వద్ద అశ్రుతి యనాలతో నివాళులు అర్పించారు. కాటసాని తల్లి మృతిపట్ల పలువురు రాజకీయనాయకులు ఉమ్మడి జిల్లా జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన రెడ్డి, సంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, చల్లా కుటుంబీకులు చల్లా సూర్యప్రకాశ రెడ్డి, చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి మాజీ జడ్పిటిసి ఎర్రబోతుల ఉదయభాస్కర రెడ్డి,కోటపాడు ఈశ్వరరెడ్డి, కె.వి.శివారెడ్డి, గుండంశేషిరెడ్డి, గుండంనాగేశ్వరరెడ్డి,చిక్కేపల్లె సాధ్రెడ్డి,పురుషోత్తంనాయుడు, అంబటిగురెడ్డి, రాజారెడ్డి, తిమ్మారెడ్డి, చిన్నకంబగిరిస్వామి, సుబ్రమణ్యం, రామాంజ నేయులు, గిరి, పెద్ద సంఖ్యలో కాటసాని అభిమానులు, వైకాపా నాయకులు,కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు గుండ్లసింగవరం వచ్చి ఎమ్మెల్యే కాటసానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కి.శే కాటసాని పుల్లమ్మ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు.

కేరళ తరహాలో ఉపాధి హామీని అమలు చేయాలి

ఉపాధి హామీ చట్టబద్ధత కోసం
నేడు రాష్ట్ర సదస్సు
డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

హన్మకొండ మే 24 (యదార్థవాది) పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించి చట్టాన్ని రక్షించుకోవాలని,కేరళ రాష్ట్ర తరహాలో తెలంగాణ రాష్ట్రములో పట్టణ ప్రాంత కుటుంబాలకు ఉపాధి హామీని వర్తింపజేయాలని, రైతులకు వర్తింపజేసే రైతు బీమా మాదిరిగా ఉపాధి హామీ పనిచేసే కూలీలైన హక్కుదారులకు కూలీ బీమాను ప్రవేశపెట్టి, ఉపాధి పనులవద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలో ఉపాధి హామీ చట్ట పరిరక్షణకై హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ కూలీలు పనిచేసే నెలలు గడుస్తున్నా వేతనాలు అందించడంలో పనులను కల్పించడంలో ,పనులవద్ద కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫల మయిందన్నారు. పనుల వద్ద నీరు,నీడ,ప్రథమ చికిత్స బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.వేసవి అలవెన్సు కూలీలకు అందియ్యాలన్నారు. సంవత్సరంలో కనీసం 200 రోజులు పనిని కల్పించి,రోజుకు 600 రూపాయల కూలీ వేతనం అందించాలన్నారు నేషనల్ మొబైల్ మానిటరింగ్ స్విస్టమ్ ను రద్దు చేసి, కూలీల హక్కులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్,జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్,ఉమ్మడి జిల్లా కన్వీనర్ పాల రవికుమార్ పూలే సామాజిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్,బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు బతం సగేష్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, దళిత సంఘాల నాయకులు అబ్రహాం, స్వామి,కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

దౌల్తాబాద్ (యదార్థవాది): ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో పాటు నిరుపేదల పక్షాన ఎస్ఆర్ ఫౌండేషన్ నిలబడి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు,సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన బాలుడు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సహాయస్థితిలో ఉండే నిరుపేద ప్రజలకు భరోసా కల్పించడానికి సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. చెట్ల నర్సంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పనుల రేణుక-స్వామి దంపతులకు కూతురు మధుప్రియ, కుమారుడు వినయ్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో ఇంటి దగ్గర విద్యుత్ వైర్లు తెగిపడి బాలుడు విద్యుత్ షాక్ గురై మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.పిల్లలను పెంచి పెద్ద చేసి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులను పోషిస్తారని ఎన్నో కలలు కన్న తల్లిదండ్రుల ఆశలు నిరాశలై అర్థాంతరంగా కుమారుడు మృతి చెందడం విషాదకరం. ఇలాంటి కడుపుకోత ఏ తల్లిదండ్రులకు రాకూడదని, తల్లిదండ్రుల రోదనలు ఆక్కడ ఉన్న వారందరికి కంటనీరు తెప్పిస్తున్నాయన్నారు. ఎస్ఆర్ ఫౌండేషన్ వారికి భరోసా కల్పించడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇంకా మానవతాహృదయులు ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, గ్రామస్తులు వేమ శ్రీనివాస్, పసి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యగారంగా తెలంగాణ

సిద్ధిపేట (యదార్థవాది): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో దక్షిణ భారతదేశ ధాన్యగారంగా తెలంగాణ మారిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్ధిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో నూతన పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవం, బోడ్రాయి పండుగలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాన్ని అనేక రకాలుగా అన్నీ రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని, గ్రామానికి డబుల్ లేన్ రోడ్డు-బైపాస్ రోడ్డు రావడంతో సరికొత్త అందమొచ్చిందని, వారం రోజుల్లో రూ.2 కోట్ల వ్యయంతో గ్రామ ఎస్సీ కాలనీ నుంచి రామంచ వెళ్లే రహదారికి పనులు ప్రారంభం చేసుకుందామని ఆయన అన్నారు. అనంతరం గ్రామ నాభి శల బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మంత్రి హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేశ్ గౌడ్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఏంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, ఎంపిటిసి లతా, పిఎసిఎస్ డైరెక్టర్ ఒగ్గు మురళి ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

విద్యా సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిద్ధిపేట (యదార్థవాది): జీఓ నెంబర్ 1ని తుంగలో తొక్కి ఆక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్, శ్రీ చైతన్య, అల్ఫోర్స్ పాఠశాలలను తక్షణమే సీజ్ చేసి యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ పి డి ఎస్ యూ విద్యార్థి నాయకులు జిల్లా విద్యాశాఖాదికారికి వినతి పత్రము అందించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథ్ మాట్లాడుతూ విద్యాశాఖ అనుమతులు లేకుండా జిల్లా కేంద్రంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హుస్సాబాద్ లో అల్ఫోర్స్, చేర్యాల లో శ్రీ చైతన్య పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని తక్షణమే ఈ విద్యాసంస్థల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో బస్సు బోల్తా

తిరుమల (యదార్థవాది): తిరుమల నుంచి తిరుపతికి భక్తులతో వెళ్తున్న ఎలక్ట్రిక్ బస్సు బుధవారం బోల్తా పడింది. తిరుమల నుంచి వస్తుండగా.. మొదటి ఘాట్ రోడ్డులోని 29, 30 మలుపు వద్దకు రాగానే డివైడర్లు ఢీకొన్న బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదలో బస్సులో 45 మంది భక్తులు ప్రయాణిస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో విధులు ముగించుకొని అదే మార్గంలో వెళ్తున్న ఎస్పీఎఫ్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ప్రమాదానికి గురైన బస్సు అద్దాలను ధ్వంసం చేసి భక్తులను కాపాడారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, పలువురు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన వారిని రుయా అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సాయం

దౌల్తాబాద్ (యదార్థవాది): దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన మంగ విజయ్ మంగ సంతోష దంపతులు గత కొన్నిసంవత్సరాల కిందట మృతి చెందారు.. తల్లి తండ్రి మృతితో ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు నలుగురు చిన్నారులు అనాథలయ్యారు. బుధవారం పెద్ద కూతురు శిరీష వివాహం విషయం తెలుసుకున్న గ్రామ బీజేపీ శాఖ అధ్యక్షుడు దుర్గారెడ్డి కార్యకర్తలు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా నిరుపేద వధువు వివాహానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్ల చందు, మరికంటి భాస్కర్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఉన్నత స్థాయిలో నిలబెడతాయి

మహబూబాబాద్, మే 24 (యదార్థవాది): క్రీడలు అంతర్లీనంగా దాగివున్న శక్తి సామర్థ్యాలను వెలికి తీస్తాయని ఉన్నత స్థాయిలో నిలబెడతాయి అని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సిఎం కప్ జిల్లా స్థాయి. ముగింపు కార్యక్రమంలో మంత్రితో పాటు జడ్పి చైర్మన్ కుమారి బిందు, జిల్లా కలెక్టర్ శశాంక,ఎస్పీ శరద్ చంద్ర పవార్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి,ఆర్డీఓ కొమరయ్య లతో పాల్గొన్నారు. ముందుగా ఫైనల్ కు వచ్చిన నెల్లికుదురు వర్సెస్ చినగూడూర్ కబడ్డీ క్రీడా కారులను పరిచయం చేసుకుని కబడ్డీ క్రీడను మంత్రి తిలకించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేరుతో నిర్వహించుకుంటున్న క్రీడలు విజయవంతంగా నిర్వహించిన వారికి అభినందనలు తెలుపుతూ గెలుపు ఓటములు స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చాటా లన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా19వేల క్రీడాప్రాంగణాలు నిర్మించుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకొని దశాబ్ది కాల అభివృద్ధి ని వైభవ పేతంగా జరుపుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమంలు నిర్వహిస్తామన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి కి 25 లక్షలు, మహబూబాబాద్ మున్సిపాలిటీ ని అన్ని వసతులతో మరింత అభివృద్ధి పరచేందుకు 50కోట్లు మంజూరు చేయడం జరిగిందని పనులు త్వరలో చేపడతామన్నారు. క్రీడలు నిర్వహించిన ప్రతి ఒక్కరినీ మంత్రి అభినందించారు. సివిల్స్ లో మహిళలదే పై చేయన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించిన వారిని అభినందిస్తూ 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మండలస్థాయిలో 3వేలమంది క్రీడాకారులు, 22 నుండి 24వ తేదీ వరకు జిల్లా స్థాయిలో జరిగిన సి.ఎం. కప్ క్రీడలకు 1000 మంది పాల్గొనగా 14 క్రీడలలో 193 మంది గెలుపొందారని, క్రీడలను దిగ్విజయంగా నిర్వహించామన్నారు. గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయిలో28 నుండి 30వ తేదీ వరకు జరగనున్న క్రీడలలో పాల్గొనే వారికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని పునర్మించాలని దీని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభివందనలు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొనడం అభినందనమన్నారు. క్రీడల పట్ల యువతకు ఆసక్తి పెంపొందించాలని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడా రంగంలో ముందుకు దూసుకు పోవాలన్నారు. జడ్పి చైర్మన్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, పాల్గొనడమే ప్రధానమన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి వెళుతున్న విన్నర్ నెల్లికుదురు కబడ్డీ క్రీడాకారులకు 10 వేలు, రన్నర్ గా నిలిచిన చైనా గూడూరు కబడ్డీ క్రీడాకారులకు బదు వేలు బహుమతిగా ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి లక్ష రూపాయలు ప్రకటించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో కౌన్సిలర్ మర్నేని వెంకన్న, మహ్మద్ పాషా, జిల్లా అధికారులు అనిల్ కుమార్, సూర్యనారాయణ, సుధాకర్ రామారావు తహసీల్దార్ ఇమ్మనియెల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల పునః ప్రతిష్ట హాజరైన ఎమ్మెల్యే బేతి

కాప్రా, మే 24 (యదార్థవాది) యాదాద్రి భువనగిరి జిల్లా రామాజీ పేట గ్రామంలో బుధవారం దుర్గాదేవమ్మ,పోచమ్మ తల్లి దేవాలయలలో విగ్రహాల పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, ఉప సర్పంచ్ వీరవేల్లి చంద్రశేఖర్, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గ దేవి విగ్రహ ప్రతిష్ట

హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్

పాశమైలారం, మే 24 (యదార్థవాది): పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, నరేందర్ రెడ్డి, సరితసుధాకర్, సర్పంచ్ బాలమణి వార్డ్ సభ్యులు హనుమంత్, నాగరాజు, యాదగిరి, నాయకులు రాధాక్రిష్ణ, అశోక్, వెంకట్ గౌడ్, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రాములు, గోపాల్, వీరేష్ యాదవ్, క్రిష్ణ, భవాని గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

ఎస్సై ఎం.రమేష్ నాయక్

దేవరుప్పుల, మే 24 (యదార్థవాది): దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం జనగామ-సూర్యపేట జాతీయ ప్రధాన రహదారిలో ఎస్సై ఎం.రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్స్ తప్పుగా వున్న వాటిని అదే విధంగా అసలే నంబర్ ప్లేట్స్ లేని వాహనాలను తనిఖీ చేసి యజమానులకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్సై మునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు అన్ని రకాల అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని. కార్, ఇతర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని.. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని.. వాహనదారులు పెండింగ్‌నున్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాకేష్ హెూమ్ గార్డ్ సతీష్ శ్యామ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా కళ్యాణలక్ష్మి

దేవరుప్పుల, మే 24 (యదార్థవాది): పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకం అండగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ ఆకవరం సృజన పెద్దారెడ్డి, ఎంపీటీసీ పానుగంటి గిరి అన్నారు. మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కళ్యాణలక్ష్మి పథకం నుండి విడుదలైన ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయల చెక్కులను ముగ్గురికి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారి రాములు, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహా, మాజీ ఎంపిటిసి ఆకునూరి చిన్న ఎల్లయ్య, నారెడ్డి సంజీవరెడ్డి, పోచంపల్లి కొండయ్య, నాయకపు శ్రీనివాస్, చంద్రగిరి సంపత్, చిక్కుల రాములు, బోనగిరి మారయ్య, వీఆర్ఏ లు కారుపోతుల అనూష, వరికుప్పల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ను కలిసిన పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, మే 24 (యదార్థవాది): తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు పట్టణంలో మాతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశానికి ముఖ్యమంత్రి కేసిఆర్ ని ఆహ్వానించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి. జెడ్పీటీసీ ప్రమొదిని రెడ్డి, యువ నాయకుడు రితేష్ రెడ్డి తదతరులు ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి జూన్ 7వ తేదిన జరగనున్న శుభకార్యానికి రావాలని కోరారు.

పేదలకు భరోసాగా కళ్యాణ లక్ష్మి

దేవరుప్పుల, మే 24 (యదార్థవాది): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని సర్పంచ్ ఈదునూరి రమాదేవి స్పష్టం చేశారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు షేక్ ఇమాంబి, ధరావత్ పద్మ, చిట్టబోయిన ధనమ్మ, జోగు నర్మద లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఆలోచించలేదని.. ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేది కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆడపడుచులకు అండగా ఉంటు వారి పిల్లల పెళ్లిళ్లకు లక్ష నూట పదహారు రూపాయలు అందించి వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రత్యేక

కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య, మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, నాయకులు ధరావత్ దాను, షేక్ కమాల్,విఆర్ఎ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లిని కలిసిన ఇంజనీరింగ్ అధికారులు

హైదరాబాద్, మే 24 (యదార్థవాది): పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగాన్నిపునర్వ్యవస్థీకరించినందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని కలిసి ఆ విభాగం ఇంజనీరింగ్ అధికారులుకృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించిన కారణంగా కొందరికి ప్రమోషన్లు రావడమే కాక, పరిపాలన సౌలభ్యం కలిగిందని వారు మంత్రికి చెప్పారు. ఈ సందర్భంగా వారు మంత్రిని సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఇదే సమయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారితో మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో అధికారులు మరింత బాధ్యతతో పనిచేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. మంత్రి ఎర్రబెల్లి ని

కలిసిన వారిలో పలువురు పి అర్ ఎస్ ఇ లు, ఈ ఈ లు, డి ఈ ఈ లు, ఏ ఇ లు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన

జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మే 24 (యదార్థవాది): రైతుల నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ తరుగు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. బుధవారం ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులపై రాష్ట్ర పౌర సరఫరాలు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సివిల్ సప్లై స్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ కమిషనర్ అనిల్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సజావుగా నిర్వహిస్తున్నామని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అవగాహన కల్పిస్తూ తరుగు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు 234 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి ధాన్యాన్ని బట్టి 191 కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలోని కొనుగోలు కేంద్రాల ద్వారా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని 62 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించగా 15 వేల టన్నుల ధాన్యం తరలింపుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలోని వరంగల్ హనుమకొండ జిల్లాల లోని మిల్లులకు దాన్యం

తరలిస్తున్నమన్నారు. మిల్లుల కొరత ఉందని మంత్రికి విన్నవించగా అనంతరం మంత్రి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని మిల్లులకు పంపించాలన్నారు రవాణాలో వాహనాల కొరత లేకుండా ట్రాక్టర్ల సైతం ఏర్పాటు చేసుకోవాలన్నారు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని తరుగు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డిఓ రమేష్ పౌర సరఫరాల అధికారి నర్సింగరావు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి వ్యవసాయ అధికారి చత్రు నాయక్ ఉద్యాన అధికారి సూర్యనారాయణ ఆర్డిఏ రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై మంత్రి సమీక్ష

మహబూబాబాద్, మే 24 (యదార్థవాది): ధాన్యం కొనుగోళ్ళను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని స్టేట్ చాంబర్లో ధాన్యం కొనుగోలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు లతో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలోమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ధాన్యం కొనుగోళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మంత్రి మాట్లాడుతూ నెలకుదురు మండలం శ్రీరామగిరిలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని సందర్శించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోళ్ళను ఉన్నతాధికారుల సహకారంతో సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు కూడా సమన్వయం పాటించాలని సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో రైతులు వ్యవసాయ సీజన్ పై ఆధారపడి వ్యవసాయ సేద్యం చేసేవారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో వేసవిలో కూడా చెరువుల లో నీళ్లు ఉండే విధంగా చర్యలు తీసుకున్నందున రైతాంగం కు సకాలంలో విత్తనాలు అందించి ముందస్తు సేద్యానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన వాణిజ్య పంటలను చేపట్టే విధంగా రైతులను రైతు వేదికల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించాలన్నారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు రాకుండా వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు పత్తిపాక రోడ్డు, వైకుంఠ ధామం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం గా చేపట్టాలన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరయినందున గాంధీ పురంలోని 50 ఎకరాల స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకో వాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.

రామచంద్రాపురం పట్టణంలో రాష్ట్ర బిజెపి మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజి రెడ్డి గృహం నందు పటేల్ గూడలోని హరివిల్లు టౌన్షిప్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయానికి 25 వేల విరాళంగా అందజేసిన రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజి రెడ్డి. ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, ఎస్ ఖాస్కర్, పి రమేష్, ఎస్ శ్రావణ్, ఎం.వెంకటేష్, జి వెంకటకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

-రామచంద్రపురం, మే 24 (యదార్థవాది)

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సర్పంచ్ బానోత్ రాజన్న

దేవరుప్పుల, మే 24 (యదార్థవాది): దేవరుప్పుల మండలం, నల్లకుంట తండా గ్రామానికి చెందినవాంకుడోత్ బికిరి మంగళవారం మరణించగా గ్రామ సర్పంచ్ బానోత్ రాజన్న నాయక్ మానవత్వంతో స్పందించి బుధవారం నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో సంతోష్, సుందర్, సోమ్లా, బొజ్జ గోరమ్మ, బాలమ్మ, కిషన్, రాజు, ఖాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గర్జన సభలో.. భద్రాద్రి ప్రజల గోడు వినిపిద్దాం

సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్ కుమార్

భద్రాచలం, మే 24 (యదార్థవాది): జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ప్రజా గర్జనలో భద్రాద్రి ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ భద్రాద్రి ప్రజల గొడు ప్రజాగర్జనలో వినిపిద్దామని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ రోడ్లో జగదీష్ కాలనీ లంబాడి కాలనీ సుందరయ్య నగర్ ఆదర్శనగర్ రాజీవ్ నగర్ మెడికల్ కాలనీ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా లక్షలాది మందితో ప్రజా గర్జన జరగబోతుందని అన్నారు. కేంద్రంలో ఉన్న భాజాప ప్రభుత్వం దక్షిణ అయోధ్య భద్రాద్రిని అన్ని రకాలుగా మోసగిచ్చిందని భద్రాద్రి ప్రజలకు జరిగిన అన్యాయంపై ప్రజా గర్జన సభ ద్వారా పాలకులు చాటి చెప్పాలని అన్నారు. సమావేశంలో సిపిఐ నాయకులు బత్తుల నరసింహులు. మీసాల భాస్కరరావు. కల్లూరి శ్రీరాములు. గుంజ ఏడుకొండలు. గోసుల శీను. గుంజ బాలరాజు. సోము సుశీల. వంక పాటి తిరుపతి బద్ది బాబి. హరీష్,సాయి. పండు. జాను. అనిల్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జిలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు:
63025 46622 / 90107 87408

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.